
# జనం పవర్ జర్నలిస్ట్

MSME No. UDYAM-KM-02-0005137

నిజం వైపు, జనం కోసం

సంపుటి: 01 సంచిక : 04 సీఈవో: తుడుం పద్మావతి ఎడిటర్ : తుడుం జితేందర్ పేజీలు : 06 బుధవారం 19-08-2026









## కుటుంబానికి ఒక ఎకరం భూమి

- మేము అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇస్తాం: కవిత
- భూ లక్ష్మి పథకం కింద పేదలకు ఎకరం చొప్పున ఇస్తామన్న కవిత
- రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలేనని విమర్శ
- రాష్ట్రంలో రేవంత్, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ సాగుతోందని ఆరోపణ

మిగతా 2 లో

**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కావచ్చు కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి అంటే పంచప్రాణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా పేదల అసైన్డ్ భూములనే లాక్కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సోదరులు, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ, రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం దాదాపు 30 వేల ఎకరాల



### మళ్లీ పాత దొరలు గద్దెనెక్కేందుకు

# అవకాశం ఇవ్వొద్దు

- అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఉండాలి : సీఎం రేవంత్ రెడ్డి
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం
- ట్యాంక్‌బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు
- బీఆర్ఎస్ పై విమర్శలు గుప్పించిన సీఎం
- మళ్లీ పాత దొరలు గద్దెనెక్కేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని పిలుపు

మిగతా 2 లో

**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఏ ఒక్క కులానికో, మతానికో పరిమితం కాలేదని, బహుజనులను ఏకతాటిపైకి తెచ్చి గోల్కొండ కోటపై జెండా ఎగురవేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రజాపాలనను కాపాడుకోవాలని, మళ్లీ పాత దొరలు గద్దెనెక్కేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తెలంగాణ చరిత్రలోనే బీసీల జనాభా లెక్కలు తేల్చి సామాజిక న్యాయం అందించిన తొలి ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

**సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహం స్ఫూర్తి నింపేలా ఉండాలి**

హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని మంత్రులు, గౌడ సంఘాల నేతల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. గౌడ, యాదవ, ముదిరాజ్, దళిత వర్గాలను ప్రోత్సహించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన నేత, గీత కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని



### మంత్రి పొంగులేటి

## రాజీనామా చేయాలి

**హరీశ్ రావు**

- రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని మండిపాటు
- పెద్ద తప్పు చేసి క్షమాపణల చెబితే ప్రజల బాధలు తీరవని వ్యాఖ్య
- కల్యాణలక్ష్మి పథకాన్ని సంతానలక్ష్మి పథకంగా మార్చేశారని మండిపాటు

మిగతా 2 లో

**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత

## బీజేపీకి అనుబంధ సంస్థగా మారిన ఎన్నికల సంఘం: టీపీసీసీ చీఫ్

మిగతా 2 లో

### 15 వేల కోట్ల

# పెట్టుబడులే లక్ష్యం

- జహీరాబాద్ స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి..
- రూ. 15 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం: శ్రీధర్ బాబు
- నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న శ్రీధర్ బాబు
- కాన్ఫరెన్స్ ను నిర్వహించిన నిర్మలా సీతారామన్, పీయూష్ గోయెల్
- స్మార్ట్ సిటీ పనులను 2028 నాటికి పూర్తి చేస్తామన్న శ్రీధర్ బాబు



మిగతా 2 లో

**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

తెలంగాణ పారిశ్రామిక రంగానికి జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ఒక కొత్త ఊపునివ్వనుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ స్మార్ట్ సిటీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 2 లక్షల

### రైతులపై బీఆర్ఎస్

# దొంగ ప్రేమ..

మిగతా 2 లో

- రైతులపై బీఆర్ఎస్ దొంగ ప్రేమ..మేం చేసి చూపించాం: తుమ్మల నాగేశ్వరరావు
- రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్న మంత్రి తుమ్మల
- గతంలో విడతలవారీగా చెల్లించి రైతులపై రూ.2,630 కోట్ల వడ్డీ భారం మోపారని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే విడతలో రూ.20,617 కోట్లు మాఫీ చేసిందని వెల్లడి



**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధారమైన విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ ప్రక్రియ

### వేల ఎకరాలను అక్రమంగా

# లాక్కుంటున్నారు

**తెలంగాణలో 22(ఎ) నిషేధిత భూముల వివాదం**

**హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాలను అక్రమంగా లాక్కుంటున్నారన్న ఈటల రాజేందర్**

**రెవెన్యూ మినిస్టర్ రాబరీ మినిస్టర్‌గా మారారన్న ఎమ్మెల్యే ఏలేటి**

**మంత్రి పొంగులేటి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్న హరీశ్‌రావు**

**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాలను 22(ఎ)లో చేర్చి అక్రమంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కుంటోందని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. దీంతో రూ.పది లక్షల కోట్లు సమకూర్చుకోవాలని కాంగ్రెస్ నేతలు ప్లాన్ చేస్తున్నారని విమర్శించారు. భూములపైన

మిగతా 2 లో





మిగతా 2 లో

### హరీశ్‌రావు కాదు..

## అబద్ధాల రావు..

**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

మాజీ మంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. హరీశ్‌రావు కాదు ఆయన అబద్ధాల రావు అని ఎద్దేవా చేశారు. 22ఏ

## కమీషన్లు దండుకుంటున్నారు



మిగతా 2 లో

- టోల్ ఫ్రీ నెంబర్ పేరుతో కమీషన్లు దండుకుంటున్నారు
- పొంగులేటిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు
- 22ఏ నిషేధిత జాబితాలో పొరపాట్లను సరిదిద్దుతామని టోల్ ఫ్రీ నెంబర్ తీసుకొచ్చారన్న ప్రవీణ్ కుమార్
- ఈ టోల్ ఫ్రీ నెంబర్ వెనుక భారీ కుట్ర దాగుందని ఆరోపణ
- నిషేధత జాబితా నుంచి ఆస్తులను తొలగించడానికి 30 శాతం కమీషన్ అడుగుతున్నారని మండిపాటు


**జనం పవర్ జర్నలిస్ట్,హైదరాబాద్**

హైవేలపై వాహనాల వద్ద టోల్ ఫీజు వసూలు చేసినట్లే.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కమీషన్లు దండుకుంటున్నారని బీఆర్ఎస్ నేత

# మత్స్యకారుల గల్లంతు పై ఆరా..

మిగతా 2 లో

- మత్స్యకారుల గల్లంతు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా..
- కోనసీమ మత్స్యకారుల గల్లంతు ఘటనపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశం
- ఆగస్టు 3న వేటకు వెళ్లి తిరిగిరాని 8 మంది మత్స్యకారులు
- కోస్ట్ గార్డ్, మత్స్యశాఖ సమన్వయంతో గాలింపు ముమ్మరం
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా



**జనం పవర్ జర్నలిస్ట్,డెస్క్**

కోనసీమ జిల్లా మత్స్యకారులు వున్న బోటు సముద్రంలో గల్లంతయిన ఘటనపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఇవాళ సీఎంఓ అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, గాలింపు చర్యల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన ఎనిమిది మంది మత్స్యకారుల ఆచూకీ లభించేంత వరకు గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆయన

# 15 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

మొదటి పేజీ రువాయి

మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. 3,245 ఎకరాల భారీ విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్న ఈ స్మార్ట్ సిటీ ద్వారా సుమారు రూ. 15 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య–పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్‌లు సంయుక్తంగా నిర్వహించిన 'నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్' వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి శ్రీధర్‌బాబు సచివాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నింటినీ 2028 మార్చి నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) విధానంలో జరుగుతున్న ఈ పనులను గడువులోగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించామని వివరించారు.ఈ స్మార్ట్ సిటీలో భూమి రూపంలో తెలంగాణ ప్రభుత్వ వాటా 51 శాతం ఉండగా, మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తోందని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమలకు అవసరమైన ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇదే క్రమంలో, 'భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన' (భవ్య) కింద కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణకు కేటాయించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్‌ను ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు కోరారు.

# మత్స్యకారుల గల్లంతు పై ఆరా..

మొదటి పేజీ రువాయి

ఆదేశించారు.బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలంలోని ఓడలరేవు, దుమ్ములపేట, వాసలతిప్ప గ్రామాలకు చెందిన 8 మంది మత్స్యకారులు ఆగస్టు 3వ తేదీ ఉదయం 10 గంటలకు ఓడలరేవు జెట్టి నుంచి చేపల వేటకు సముద్రంలోకి వెళ్లినట్లు అధికారులు సీఎంకు వివరించారు. బయలుదేరిన గంట తర్వాత, అంటే ఉదయం 11 గంటల వరకు వారు తమ కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడారని, ఆ తర్వాత నుంచి వారి నుంచి ఎలాంటి సమాచారం అందలేదని తెలిపారు. వారి బోటులో వీహెచ్‌ఎఫ్ సెట్‌తో పాటు వ్యక్తిగత మొబైల్ ఫోన్లు కూడా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.అధికారుల అంచనా ప్రకారం.. అదే రోజు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో బోటు చేపలు పట్టే ప్రదేశానికి చేరుకొని ఉండవచ్చు. షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 12 నాటికి బోటు తిరిగి రావాల్సి ఉన్నా రాకపోవడంతో, కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. దీంతో వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించామని అధికారులు సీఎంకు తెలిపారు.కోస్ట్ గార్డ్ నౌకలను అప్రమత్తం చేసి గాలింపు చేపడుతున్నామని, అలాగే కాకినాడ, భైరవపాలెం, విశాఖపట్నం, పారాదీప్ ప్రాంతాలకు చెందిన మత్స్యకార బోట్లకు కూడా సమాచారం అందించి గల్లంతైన బోటు ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నామని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కోస్ట్ గార్డ్, మత్స్యశాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి గాలింపు చర్యలను మరింత ఉధృతం చేయాలని ఆదేశించారు. గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలతో అధికారులు నిరంతరం టచ్‌లో ఉండాలని, గాలింపు వివరాలను ఎప్పటికప్పుడు వారికి తెలియజేస్తూ ధైర్యం చెప్పాలని సూచించారు. బాధిత కుటుంబాలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. మత్స్యకారులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను వినియోగించాలని స్పష్టం చేశారు.

# వేల ఎకరాలను అక్రమంగా లాక్కుంటున్నారు

మొదటి పేజీ రువాయి

రేవంత్ రెడ్డి డాక్టరేట్ చేశారని ఎద్దేవా చేశారు. బడంగ్?పేట్ మున్సిపాలిటీలో 5 తరాలుగా సాగు చేసుకుంటున్న వాళ్ల ఆస్తిని ప్రభుత్వ భూమి అని గుంజుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల నుంచి భూములు లాక్కుని భూమాఫియాకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ధరణి పోయినా ప్రభుత్వం భూములు లాక్కునే ధోరణి మారలేదని మండిపడ్డారు.

బీఆర్ఎస్ పార్టీ భూదందా : గతంలో బీఆర్ఎస్ కూడా కంచే చేను మేసినట్లు భూదందా చేసిందని, కేసీఆర్ భూమాఫియాకు కట్టబెట్టిన భూములను రేవంత్‌రెడ్డి సర్కార్ సెటిల్‌మెంట్ చేసుకుంటోందని ఈటల ఫైర్? అయ్యారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ భూదందాలో సంపాదించిన డబ్బును హుజూరాబాద్ ఉప ఎన్నికలో ఖర్చు చేశారని, గల్ఫ్ ఆయిల్ కంపెనీ భూములు ఫీనిక్స్ కంపెనీ మీదుగా చేతులు మారిందని తెలిపారు. రూ.20 వేల కోట్ల విలువైన భూమిని హానర్ హోమ్స్ పేరిట విల్లాలు కట్టి అమ్ముతున్నారని ఈటల వ్యాఖ్యానించారు.కోహెడలో 70 ఏళ్ల క్రితం పట్టాలు ఇచ్చిన భూములను ఇటీవల ప్రభుత్వం లాక్కుందన్న ఈటల రాజేందర్, అసైన్డ్ భూములకు కూడా పట్టా భూములకు ఇచ్చినట్లే పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాలను అక్రమంగా లాక్కుంటున్నారని ఆరోపించారు. గతంలో కొంత భూమిని ప్రభుత్వమే పరిశ్రమల కోసం కేటాయించిందని ఎంపీ ఈటల గుర్తు చేశారు. ప్రభుత్వమే లేఅవుట్లు వేసి విక్రయించిన వాటిని కూడా నిషేధిత జాబితాలో చేర్చారని విమర్శలు గుప్పించారు. రైతులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములను లాక్కుంటున్నారన్న ఆయన, గతంలో కేసీఆర్ చేసిన దానికంటే రేవంత్ రెడ్డి రెండడుగులు ముందుకెళ్లారని అన్నారు.

# కుటుంబానికి ఒక ఎకరం భూమి

మొదటి పేజీ రువాయి

అసైన్డ్ భూములను లాక్కుందని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పేదల అసైన్డ్ భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని సవాల్ విసిరారు.రేవంత్ రెడ్డి 'మేకవన్నె పులి' లాంటి వారని... ఆయన చెప్పేది సామాజిక న్యాయం అయితే, చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. కేబినెట్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు, ఆర్టీఐ కమిషనర్ల నియామకాల వరకు బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయం నడుస్తోందని మండిపడ్డారు.

# రైతులపై బీఆర్ఎస్ దొంగ ప్రేమ..

మొదటి పేజీ రువాయి

అత్యంత పేలవంగా సాగిందని ఆయన ఆరోపించారు. రైతు రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీ నేతలకు లేదని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వ వైఫల్యాలను ఆయన గణాంకాలతో సహా వివరించారు. 2014లో మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చినప్పటికీ, లక్ష రూపాయల రుణమాఫీని బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకేసారి అమలు చేయలేకపోయిందని గుర్తుచేశారు. నాలుగేళ్ల పాటు విడతల వారీగా నిధులు విడుదల చేయడంతో రైతులపై అదనంగా రూ. 2,630 కోట్ల వడ్డీ భారం పడిందని తెలిపారు. ఇక 2018లో మళ్లీ లక్ష రూపాయల రుణమాఫీ హామీ ఇచ్చి, కేవలం సగం మంది రైతులకే వర్తింపజేసి, మిగిలిన రూ. 8,379 కోట్ల బకాయిలను పూర్తిగా ఎగ్గొట్టారని విమర్శించారు. పదేళ్ల పాటు రైతులను నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు వారిపై కపట ప్రేమ చూపించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి పంట కాలంలోనే ఏకకాలంలో రూ. 20,617 కోట్ల రుణాలను మాఫీ చేసిందని తుమ్మల వెల్లడించారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా 25,35,964 మంది రైతులకు నేరుగా లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న పంట రుణాలను అత్యంత పారదర్శకంగా మాఫీ చేయడం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందని వివరించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రైతులకే పంట రుణ బకాయిలు అత్యంత తక్కువగా ఉన్నాయని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం సమర్పించిన నివేదిక ధ్రువీకరించిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

# హరీశ్‌రావు కాదు.. అబద్ధాల రావు..

మొదటి పేజీ రువాయి

లో ఆయన కొండను తవ్వి ఎలుకను పట్టారని.. దాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు (మంగళవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గతంలో సాఫ్ట్ కాపీ అప్‌లోడ్ చేయకపోవడం వల్ల తప్పు జరిగిందని తామే గుర్తించామని పేర్కొన్నారు.

**ఆ భూములను 22ఏ నుంచి తొలగిస్తాం..**

హరీశ్‌రావు ఎత్తు పెరగడం కాదని.. విమర్శలు చేసే ముందు బుర్ర కూడా ఉపయోగించాలని మంత్రి వ్యంగ్యంగా మాట్లాడారు. ఎవరికీ అన్యాయం జరగనివబోమని అన్నారు. ప్రభుత్వ భూములు కాకపోతే కచ్చితంగా వాటిని 22ఏ నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో మాదిరిగా తాము బుకాయించడం లేదని చెప్పారు. కేంద్రం, ఎన్నికల సంఘం, బీఆర్ఎస్ కలిసి ఓట్లను తొలగించే కుట్రను చేస్తున్నాయని.. వారి పప్పులు ఉడకనివ్వబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# కమీషన్లు దండుకుంటున్నారు

మొదటి పేజీ రువాయి

ఆర్ఎస్ ప్రవీణ్

కుమార్ ఆరోపించారు. 22ఏ నిషేధిత జాబితాలో పొరపాటున చేరిన ఆస్తులను సరిచేస్తామని ప్రకటించి తీసుకొచ్చిన 1800 599 4788 టోల్ ఫ్రీ నెంబర్ వెనుక భారీ కుట్ర దాగి ఉందని ఆయన విమర్శించారు.ఆ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయగానే ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి 30 శాతం కమీషన్ ఇస్తేనే పని పూర్తి చేస్తామని డీల్ మాట్లాడుతున్నారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు నేరుగా నిధులు వసూలు చేసుకోవడానికి ఈ నెంబర్‌ను ప్రవేశపెట్టారని మండిపడ్డారు. కష్టపడి సంపాదించుకున్న ఆస్తులను, చివరకు ఇందిరమ్మ ఇళ్లను కూడా నిషేధిత జాబితాలోకి తీసుకెళ్లి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకే కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టారని విమర్శించారు. గతంలో కలెక్టర్లు, ఎమ్మార్వోలకు తెలియకుండానే పొంగులేటి 'భూభారతి' ద్వారా 22 వేల లావాదేవీలు జరిపారని, దీనిపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని అన్నారు.

# మంత్రి పొంగులేటి రాజీనామా చేయాలి

మొదటి పేజీ రువాయి

భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రులు కలిసే ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు. పెద్ద తప్పు చేసి ఇప్పుడు క్షమాపణలు చెబితే ప్రజల బాధలు తీరవని, అసలు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చమని ఆదేశించింది ఎవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పులను అధికారుల మీదికి నెట్టి తప్పించుకోవాలని చూడటం సరికాదని, వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ కూడా పనిచేయడం లేదని విమర్శించారు.భూములను నిషేధిత జాబితాలో పెట్టింది ప్రభుత్వమే కాబట్టి, ప్రజల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోకుండా వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. 2008లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూఎల్సీని రద్దు చేయడంతో ఆ స్థలాలు పట్టా భూములుగా మారాయని... అలాగే జీఓల ద్వారా మినహాయింపు పొందిన హెచ్ఎండీఏ, హుడా భూములను కూడా ఇప్పుడు 22ఏ లో చేర్చి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కల్యాణలక్ష్మి పథకం 'సంతానలక్ష్మి'గా మారిపోయిందని, పెళ్లి సమయానికి అందాల్సిన సాయం పిల్లలు పుట్టిన తర్వాత గానీ రావడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తప్పు చేసిన కాంగ్రెస్ నేతలను చట్టపరంగా బాధ్యులను చేస్తామని హెచ్చరిస్తూ, 22ఏ భూముల అంశంపై కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ వేదికగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

# బీజేపీకి అనుబంధ సంస్థగా మారిన ఎన్నికల సంఘం: టీపీసీసీ చీఫ్

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్, ఆగస్టు18: 2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు. ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్‌తో చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈసీ ఉదాసీనంగా చూడటం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ 3.38 కోట్ల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. ఎఎస్‌బీడీల పేరుతో 22 శాతం ఓట్లు తొలగించారని చెప్పారు. ఓట్ల తొలగింపునకు ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని అన్నారు. పేద ప్రజల ఓట్లు తొలగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలను 35 వేల మందిని నియమించిందని తెలిపారు. కానీ ఈసీ మాత్రం13,100 మందిని ఇచ్చినట్లు చూపిస్తుందని చెప్పారు. సామాన్యుడి ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా ఈసీపై నిప్పులు చెరిగారు. 2002లో ఓటు వేసి ఉండాలని కండిషన్‌తో చాలా మంది ఎనుమరేషన్ ఫామ్స్ ఇవ్వలేక పోయారని చెప్పుకొచ్చారు.దీంతో వారిని కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని వివరించారు. అన్ మ్యాపుడ్ ఓట్లు 32,37000 ఉన్నాయని అన్నారు. అలాగే 60,50,000 ఓట్లు సందేహంగా ఉన్నాయని చూపిస్తున్నారని పేర్కొన్నారు. దాంతో 92 లక్షల ఓట్లు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదనతో అన్నారు. 1.60 కోట్ల ఓట్లు ఎందుకు క్వశ్చన్ మార్క్ పెట్టారో చెప్పాలంటూ ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. దేశంలో ఓటు హక్కును తొలగించే అధికారం మీకు ఎవరు ఇచ్చారంటూ ఈసీని ఆయన సూటిగా ప్రశ్నించారు.ప్రతి పౌరుడి ఓటు కాపాడాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోందని అన్నారు. తెలంగాణలో ఎస్ఐఆర్‌కు ఇంకా సమయం ఇవ్వాలని ఈసీని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించాలని ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు.

# మళ్లీ పాత దొరలు గద్దెనెక్కేందుకు అవకాశం ఇవ్వొద్దు

మొదటి పేజీ రువాయి

నిర్ణయించినట్లు వెల్లడించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం నిత్యం స్ఫూర్తి నింపేలా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అమరవీరుల స్థూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న గౌడ్ విగ్రహానికి ఉండాలన్నారు. 2029లో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమావ్యక్తం చేశారు. నేత, గీత కార్మికులకు పింఛన్ ఇవ్వాలని ఆదేశించామన్నారు. ప్రభుత్వ పొలాలు ఎక్కడున్నా ఈత, తాటిచెట్లు పెంచాలని రేవంత్ రెడ్డి సూచించారు. వాటిని పెంచితే కల్తీ లేని కల్లు వస్తుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, కాలువ గట్ల వెంబడి నాటాలన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం**

కులవృత్తులను గౌరవిస్తూనే పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ చదివించాలని తల్లిదండ్రులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కుటుంబ న్యాయం మాత్రమే జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం చేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నేత, గీత కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీల జనాభా లెక్కలు తేల్చి సామాజిక న్యాయం అందించిన తొలి ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న కేటీఆర్, హరీశ్‌రావు ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో కరవు రావాలని కోరుకుంటూ అఘోరాలతో చేతబడులు చేయించారని ఆరోపించారు. పాత దొరల పాలన మళ్లీ రావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని ప్రజలను కోరారు.

**మరోసారి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే**

గత బీఆర్ఎస్ పాలనపై సీఎం రేవంత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'నాడు గొర్రెలు, బర్రెలు, చేపలు పంపిణీ చేసి రాజ్యం వాళ్లు ఏలుతూ, మనల్ని కుల వృత్తులకే పరిమితం చేయాలని చూశారు' అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సీఎం అయితే ఆయన కొడుకు కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్, అల్లుడు హరీశ్ రావు మంత్రి అయ్యారని.. అదే రేవంత్ సీఎం అయితే బీసీ నేత మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్, సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనుమరాలికి కీలక పదవులు ఇచ్చి ఉద్యమకారులను గౌరవించామని తెలిపారు. రాబోయే డీలిమిటేషన్ తర్వాత 117 సీట్లతో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.





## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

**130 మందికి కార్డులు అందజేసిన సర్పంచ్ భీంబాయి, ఉప సర్పంచ్ రాజేష్**

**నార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 18):**
నార్నూర్ మండలంలోని మహాగావ్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 300 మంది రేషన్ లబ్ధిదారులు ఉండగా, ఇప్పటివరకు 130 మంది లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందించినట్లు సర్పంచ్ మెస్రం భీంబాయి మాణికరావు, ఉప సర్పంచ్ జాదవ్ రాజేష్ తెలిపారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ లబ్ధిదారులకు మరింత సులభంగా, పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కార్డులు పొందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. మిగిలిన 170 మంది లబ్ధిదారులకు కూడా త్వరలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని సర్పంచ్, ఉప సర్పంచ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కురిసిన వర్షం..రైతన్న హర్షం

**నార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 18):**
నార్నూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం నుంచి మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి సాధారణ వాతావరణం ఉన్నప్పటికీ మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం ప్రారంభమై కొంతసేపు కొనసాగింది. సుమారు మూడు రోజుల విరామం తర్వాత వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. వర్షంతో పంటలకు మేలు జరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.






## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం అర్ధరాత్రి పోరాటం

**బుక్కపట్నం, జనం పవర్ జర్నలిస్ట్(అనంతపురం జిల్లా ఇంచార్జి ఎం.గంగాధర్) ఆగస్టు 18:**
విద్యుత్ బిల్ కలెక్షన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అర్ధరాత్రి తిరుపతిలోని సీఎండీ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేపట్టారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని కార్మిక సంఘం నాయకులు తెలిపారు. కార్మికుల హక్కులను కాపాడేది పోరాటమేనని, గతంలో కాంట్రాక్ట్ కార్మికులు సాధించిన అనేక హక్కులు ఉద్యమాల ఫలితంగానే లభించాయని పేర్కొన్నారు. తిరుపతి సీఎండీ కార్యాలయం వద్ద ఇప్పటికే అనేక ఆందోళనలు నిర్వహించి సమస్యలను సాధించామని, మిగిలిన డిమాండ్ల సాధన కోసం కూడా ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలని, ప్రతి కార్మికుడికి రూ.48 వేల వేతనం అందించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులంతా ఐక్యంగా పోరాడితేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నాయకులు పిలుపునిచ్చారు. ఈరోజు పోరాటం, రేపు పోరాటం.. ఎల్లుండి విజయం సాధించే వరకు ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు.

# కులగణనపై మీ చిత్తశుద్ధి ఏది మోదీ సార్?

**శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టి బీసీలకు న్యాయం చేయాలి బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి,నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్**







**మంచిర్యాల జనం పవర్ జర్నలిస్టు :- స్టాఫ్ రిపోర్టర్ గుడి కందుల రాంబాబు, ఆగస్టు 18:**
మంచిర్యాల జిల్లాలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్376వ జయంతి సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది అనంతరం నిర్వహించిన సమావేశంలో, బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మెజారిటీగా ఉన్న బీసీ వర్గాల ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కులగణనపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి అవలంబించాలని కులగణన ద్వారా దేశంలోని వివిధ సామాజిక వర్గాల వాస్తవ జనాభా, వారి సామాజిక--ఆర్థిక పరిస్థితులు వెలుగులోకి వస్తాయని, ఆ గణాంకాల ఆధారంగా విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాల్లో బీసీలకు న్యాయమైన వాటా కల్పించేందుకు ప్రభుత్వాలు విధానాలు రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు లిలి2011లో నిర్వహించిన సామాజిక-ఆర్థిక కుల సర్వే (౹ాజుజజ)లిలిలో కుల వివరాల నమోదుకు ఓపెన్ విధానం కారణంగా అనేక ఉపకులాలు, ఇంటిపేర్లు, ప్రాంతీయ పేర్లు వేర్వేరుగా నమోదైన సమస్యలు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి లోపాలు మళ్లీ పునరావృతం కాకుండా 2027 జనగణనలో కులాల నమోదుకు శాస్త్రీయమైన, ప్రామాణికమైన విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి కులానికి ప్రత్యేక గుర్తింపు కోడ్ లేదా యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ కేటాయించి, ఒకే కులానికి ఉన్న వివిధ పేర్లు, మారుపేర్లు, ఉపపేర్లను శాస్త్రీయంగా ఒకే కేటగిరీలోకి తీసుకురావాలని నరెడ్ల శ్రీనివాస్ సూచించారు. అప్పుడు మాత్రమే భవిష్యత్‌లో కోర్టులు, ప్రభుత్వాలు, పరిశోధనా సంస్థలు విశ్వసించగలిగే ప్రామాణిక గణాంకాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.బీహార్, తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన కుల సర్వేలలో కులాలకు కోడ్ నంబర్లు కేటాయించి సమాచారం సేకరించిన విధానం దేశానికి ఒక నమూనాగా నిలిచిందని, అలాంటి శాస్త్రీయ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని ఆయన కోరారు.కులగణనపై కేంద్ర ప్రభుత్వం గతంలో వ్యతిరేక వైఖరి అవలంబించినప్పటికీ, దేశవ్యాప్తంగా బీసీ సంఘాలు, సామాజికవేత్తలు, ప్రజల నుంచి వచ్చిన డిమాండ్ల నేపథ్యంలో కులగణన చేపట్టేందుకు నిర్ణయం తీసుకోవడం స్వాగతించదగ్గ విషయమేనన్నారు. అయితే కులగణన నిర్వహించడం మాత్రమే కాకుండా, అది తప్పులులేని విధంగా, శాస్త్రీయ పద్ధతిలో జరగడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.

**బీసీలకు న్యాయం చేయాలంటే కులగణన ప్రామాణికంగా ఉండాలి**

దేశంలో బీసీల జనాభా ఎంత? వారి సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితి ఏమిటి? ప్రభుత్వ వనరులు, ఉద్యోగాలు, విద్యా అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యంలో వారికి ఎంత వాటా లభిస్తోంది? అనే ప్రశ్నలకు సరైన సమాధానం రావాలంటే కులగణన గణాంకాలు ఖచ్చితంగా ఉండాలని ఆయన అన్నారు.కేవలం ఓపెన్ కాలమ్‌లో వ్యక్తులు తమ కులాన్ని చెప్పే విధానంతో గతంలో ఎదురైన సమస్యలు మళ్లీ తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం ముందస్తు కులాల జాబితా, కోడింగ్ విధానం, మారుపేర్ల సమీకరణ వంటి శాస్త్రీయ విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.“వందేళ్ల తర్వాత దేశంలో కులగణనకు అవకాశం వచ్చింది. స్వతంత్ర భారతదేశంలో జరుగుతున్న ఈ కులగణన భవిష్యత్ తరాలకు ఉపయోగపడే చారిత్రక పత్రంగా నిలవాలి. తప్పులున్న గణాంకాలు కాకుండా, కోర్టులు మరియు ప్రభుత్వాలు గుర్తించగలిగే ప్రామాణిక గణాంకాలు అందించాలి” అని నరెడ్ల శ్రీనివాస్ అన్నారు.

కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ సంఘాలు, సామాజికవేత్తలు, నిపుణులతో చర్చించి కులగణనలో అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, ప్రతి కులానికి శాస్త్రీయంగా కోడ్ కేటాయించి, ఒకే కులానికి ఉన్న అన్ని మారుపేర్లను సమీకరించాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు జనాభా దామాషా ప్రకారం సామాజిక న్యాయం, హక్కులు, అవకాశాలు కల్పించేందుకు ఖచ్చితమైన కులగణన గణాంకాలు పునాదిగా మారాలని, బీసీల ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం ఇకనైనా గౌరవించాలని బీసీ సమాజ్ తరఫున నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా, ఉపాధ్యక్షులు బొలిశెట్టి లక్ష్మణ్. సీనియర్ నాయకులు రంగు రాజేశం. బీసీ సమాజ్ నాయకులు ఎండి లతీఫ్. గుండ్ల లక్ష్మణ్. మెంతాల సంతోష్. గందె శ్రీ తిరుపతి. ఎండి షఫీ. పల్లపు శ్రీనివాస్. మదపల్లి రమేష్. బండి రాజేందర్. శ్రీనివాస్ గౌడ్,చంద్రగిరిచంద్రమౌళి,చిలువుల రవి, చిన్న మహేష్, శ్రీరాముల సతీష్, తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ

**నార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 18):**
నార్నూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బానోత్ కావేరి ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభలో గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ, అర్హులైన లబ్ధిదారులకు కార్డులు అందేలా తీసుకోవాల్సిన చర్యలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, లబ్ధిదారుల సమస్యలు, నిర్మాణ పనుల పురోగతి తదితర అంశాలను చర్చించారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. అలాగే గ్రామంలో నెలకొంటున్న తాగునీటి సమస్యపై కూడా గ్రామసభలో చర్చ జరిగింది. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరారు. నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని వీధులు, ప్రధాన ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య సిబ్బంది నిరంతరం చర్యలు చేపట్టాలని, చెత్తను ఎక్కడికక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని సూచించారు. పారిశుధ్య సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమలో పంచాయితీ కార్యదర్శి ఆత్రం శంకర్, ఉప సర్పంచ్ మహ్మద్ ఖురేషి, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు బ్రిజ్ లాల్ కర్మన్కర్, సురేష్ ఆడే, గోవింద్ రావు, దాదే అలీ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మారు పేర్ల' సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలి

■సింగరేణి కార్మికుల 'మారు పేర్ల' సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలి: ఎంపీ గడ్డం వంశీకృష్ణ
■సింగరేణి కార్మికుల హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**(మంచిర్యాల జిల్లా జనం పవర్ జర్నలిస్ట్ కందునూరి ప్రభాకర్ మంచిర్యాల టౌన్ న్యూస్ రిపోర్టర్)లి లిఆగస్టు 18**
సింగరేణి సంస్థను, అందులో పనిచేస్తున్న కార్మికులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న 'నేమ్ చేంజ్/మారు పేర్ల' సమస్యకు తక్షణమే పరిష్కారం చూపి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు పవర్ మినిస్ట్రీ, ఫైనాన్స్ మినిస్ట్రీకి లేఖలు రాయడంతో పాటు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఎంపీ తెలిపారు. సింగరేణి యాజమాన్యానికి కూడా పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు.“కోర్టు కేసులు ఉన్నాయంటూ సమస్యను పక్కదారి పట్టించడం సరికాదు. కార్మికులు అనేకసార్లు ధర్నాలు, నిరసనలు, వినతిపత్రాల ద్వారా తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. వారికి న్యాయం జరిగేలా తక్షణమే నిర్ణయం తీసుకోవాలి” అని ఎంపీ వంశీకృష్ణ కోరారు.

**కార్మికుల చెమటతోనే దేశానికి వెలుగు**

సింగరేణి కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బొగ్గును వెలికితీస్తూ దేశానికి వెలుగునిస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. అలాంటి కార్మికులకు న్యాయం జరగకపోవడం మంచిది కాదన్నారు.సింగరేణి సంస్థ కోసం స్వర్గీయ కాకా వెంకటస్వామి అనేక పోరాటాలు చేశారని, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన కృషిని ఎంపీ గుర్తు చేశారు. కార్మికుల కష్టం, వారి సేవలను విస్మరించి కేవలం అధికారుల నిర్ణయాలతో సంస్థను నడపడం సరైన విధానం కాదన్నారు.“కార్మికుల సమస్యలను పట్టించుకోకపోతే భవిష్యత్తులో సింగరేణికే ఇబ్బందులు వస్తాయి. కార్మికుల బాధలను పరిష్కరించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉంది. వారి సమస్యలకు పరిష్కారం చూపకపోతే ఆ బాధ్యత అధికారులపైనే ఉంటుంది” అని వంశీకృష్ణ హెచ్చరించారు.సింగరేణి సంస్థ దేశానికి ఎంతో కీలకమైనదని, “సింగరేణి నడిస్తేనే ఈ దేశానికి వెలుగు” అని పేర్కొంటూ, కార్మికులు కోరుతున్న మారు పేర్ల సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎంపీ గడ్డం వంశీకృష్ణ మరోసారి కోరారు.

# మిట్టపల్లి ఆడబిడ్డకు అండగా నిలిచిన రామటెంకి మల్లేష్



**పెళ్లి పీటలు, చీరను బహుమతిగా అందజేత**

**జనం పవర్ జర్నలిస్ట్,జైపూర్, చెన్నూర్ ఆర్సి, రేగుంట వెంకటేష్, ఆగస్టు :18**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం, మిట్టపల్లి ఆడబిడ్డల వివాహ వేడుకల్లో తనవంతు సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు మిట్టపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రామటెంకి మల్లేష్.మిట్టపల్లి గ్రామానికి చెందిన రావుల మౌనిక రేపు వివాహం జరుపుకోనున్న సందర్భంగా, తన సొంత ఖర్చులతో పెళ్లి పీటలు, చీరను బహుమతిగా అందజేశారు. ఆడబిడ్డల వివాహాలకు తనవంతు సహాయం చేస్తూ “మిట్టపల్లి గ్రామ ఆడబిడ్డలకు నేను ఉన్నాను” అనే భరోసాను కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా రామటెంకి మల్లేష్ మాట్లాడుతూ గ్రామంలోని ఆడబిడ్డల సంతోషంలో తనవంతు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ తనకు సాధ్యమైన మేరకు పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు సహాయం అందిస్తానని తెలిపారు.రావుల మౌనిక వివాహం సందర్భంగా నూతన వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు.

# ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి







- మంత్రి జూపల్లి కృష్ణారావు
- అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలి
- డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ

**సిర్పూర్, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 18):** ఎస్ఐఆర్ రెండవ ఫేజ్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం సిర్పూర్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ ఫేజ్-2 సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో పెద్ద సంఖ్యలో ఓట్లు అనమాలీస్ జాబితాలో ఉన్నాయని, అర్హులైన ఓటర్ల పేర్లు కూడా అందులో ఉండే అవకాశం ఉందని మంత్రి అన్నారు. నోటీసుల కోసం ఎదురుచూడకుండా ఆధారాలతో ఫారం-7 సమర్పించి అర్హులైన ప్రతి ఓటు హక్కును కాపాడాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి నిరంతరం సమీక్షలు నిర్వహించాలని కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలకు సూచించారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి అనమాలీస్ జాబితాను పరిశీలించి, అవసరమైన ఆధారాలతో అభ్యంతరాలు నమోదు చేయాలని సూచించారు. మన ఓటు హక్కును మనమే కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యాంనాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మున్సిపాలిటీ చైర్మన్లు, డీసీసీ కార్యవర్గ సభ్యులు, మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మకు ఆత్మీయ సన్మానం





**పెనుకొండ, జనం పవర్ జర్నలిస్ట్(అనంతపురం జిల్లా ఇంచార్జి ఎం.గంగాధర్) ఆగస్టు 18:** పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల ఎంపీడీవోగా పనిచేస్తున్న వెంకటలక్ష్మమ్మకు మండలానికి చెందిన ఆత్మీయులు ఘనంగా సన్మానం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆమె ప్రశంసాపత్రం, మెమెంటో అందుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, టీడీపీ ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, మాగేచెరువు మాజీ సర్పంచ్ బి.బి. నరసింహులు, జనసేన నాయకులు రంగేపల్లి నాగరాజు, ఏబి. ఆంజనేయులు, ఆకుల రమణ, రమేష్, చల్లాపల్లి ఈశ్వర్, టీచర్ కిష్టప్ప, వెలుగు సీసీ నరసన్న, హౌసింగ్ హనుమంతరాయుడు, పందిపర్తి మాజీ ఎంపీటీసీ మూర్తి, శ్రీనివాసులు, మంచెపల్లి మల్లికార్జున, ఈ.చలపతి, రిటైర్డ్ వీఆర్వో గోవిందప్ప, రంగేపల్లి కదిరప్ప, సుబ్బు, ఎస్పీ గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెషనల్ ఫోటో,వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# రక్తదాన శిబిరం ఏర్పాటు





**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 18,** మంచిర్యాల జిల్లా ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన రక్తదాన శిబిరం" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్ మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్ తూముల నరేష్ గారితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన దాతలను అభినందించారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అగ్గు సాగర్ ,అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, రక్తదాతలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల బకాయిలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



**జనం పవర్ జర్నలిస్ట్ వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు 18,** మంచిర్యాల జిల్లాలోని రైస్ మిల్లుల నుంచి ప్రభుత్వానికి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో బి సెక్షన్ పర్యవేక్షకులు మధుసూదన్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సంబంధిత మండలాల తహసిల్దార్లు, మంచిర్యాల జిల్లాలోని రైస్ మిల్లుల నుంచి ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలు రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం వసూలు చేసే అంశంపై సమావేశం నిర్వహించారు. రెవెన్యూ రికవరీ యాక్ట్‌లోని నిబంధనలు, బకాయిల వసూళ్లకు అనుసరించవలసిన విధివిధానాలు, మిల్లుల వారీగా పెండింగ్‌లో ఉన్న బకాయిల మొత్తాలపై రికన్సిలియేషన్, కోర్టు కేసులకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో మొత్తం 23 రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ చేయడం జరిగిందని,ప్రభుత్వానికి రావలసిన బకాయిలను పూర్తి స్థాయిలో గుర్తించి, సంబంధిత రికార్డులను సరి చూసి, నిబంధనల ప్రకారం వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కోర్టు కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు, పెండింగ్ అంశాలను నిబంధనల మేరకు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కేజీబీవీ సీఆర్టీ పోస్టులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**బుక్కపట్నం, జనం పవర్ జర్నలిస్ట్(అనంతపురం జిల్లా ఇంచార్జి ఎం.గంగాధర్) ఆగస్టు 18:** కేజీబీవీ సీఆర్టీ కాంట్రాక్ట్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ఎస్పీడీ ఆదేశాల మేరకు మంగళవారం బుక్కపట్నం సమగ్ర శిక్ష పాఠశాలలో సర్టిఫికెట్లు, దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ నిర్వహించారు. మొత్తం 558 మంది అభ్యర్థుల్లో 274 మందిని సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలిపించినట్లు అధికారులు తెలిపారు. వెరిఫికేషన్ ప్రక్రియ కోసం ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులతో కమిటీని ఏర్పాటు చేశారు. అభ్యర్థుల విద్యార్హతలు, సర్టిఫికెట్లను సబ్జెక్టుల వారీగా పరిశీలించి, రోస్టర్ విధానం ప్రకారం ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఈ వివరాలను సమగ్ర శిక్ష సూపరింటెండెంట్ శ్రీనివాసులు వెల్లడించారు.



# నేడు ఏజెన్సీ బంద్

## ఆదివాసీ తుడుందెబ్బ సంఘం నాయకుల పిలుపు

**నార్నూర్, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 18):** షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసీలకు ఉద్యోగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఆగస్టు 19న రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ బంద్ నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ తుడుందెబ్బ సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం నార్నూర్ మండల కేంద్రంలో బంద్‌కు పిలుపునిచ్చారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని 29 శాఖల ఉద్యోగాలతో పాటు జీవో 3ను కలిపి ప్రత్యేక చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ ఉద్యోగాల్లో జీవో 109 ప్రకారం ఆదివాసీలకు 75 శాతం వాటా కల్పించాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని కోరారు. ఐటీడీఏల ద్వారా ఏజెన్సీ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుత బంద్‌కు ఆదివాసీ, ప్రజా, వాణిజ్య, వ్యాపార సంఘాలు సహకరించాలని నాయకులు కోరారు. పోలీస్, రెవెన్యూ శాఖలతో పాటు బ్యాంకు సిబ్బంది, విద్యాసంస్థలు, వ్యాపార వర్గాలకు బంద్‌కు సహకరించాలని వ్రాతపూర్వకంగా సమాచారం అందించినట్లు తెలిపారు. మండల ప్రజలు బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు కనక ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మెస్రం మానిక్ రావ్, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేందుర్ దీపక్, మండల అధ్యక్షుడు అడా శ్రీరామ్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు అర్క గోవింద్, ప్రధాన కార్యదర్శి సేడ్మకి వినోద్, స్థానిక నాయకులు మడావి ఆనంద్ రావ్, పుసం రాము తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ బంద్‌కు అందరూ సహకరించాలి

**గాదిగూడ, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 18):** షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల్లో ఆదివాసీలకు 75 శాతం వాటా కల్పించాలనే డిమాండ్‌తో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో బుధవారం ఏజెన్సీ బంద్‌కు పిలుపునిచ్చినట్లు తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మాడావి చంద్రహరి తెలిపారు. పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో 75 శాతం ఉద్యోగాలు ఆదివాసీలకే దక్కాలని డిమాండ్ చేశారు. బంద్‌కు నిరుద్యోగులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వ్యాపారులు, ప్రజలు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాయి సెంటర్ సార్ మేడి మండాడి దౌలతారావు, పూసం బాధిరావు, కోడప జాకు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తాం

■డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ
■ఐఎన్టెయుసి ప్రతినిధి బృందంతో భేటీ







**మంచిర్యాల, జనం పవర్ జర్నలిస్ట్(టౌన్ రిపోర్టర్ కందనూరి ప్రభాకర్) ఆగస్టు 18:**

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న హామీల అమలు కోసం ఐఎన్టెయుసి సెక్రటరీ జనరల్ డా.బి.జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐఎన్టెయుసి ప్రతినిధి బృందం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హైదరాబాద్‌లోని వారి నివాసంలో మంగళవారం కలిసి సింగరేణి కార్మికుల సమస్యలను వివరించింది. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా, సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల మనుగడ కోసం నూతన బొగ్గు గనుల ప్రారంభం, మెడికల్ బోర్డు సమస్య, మారుపేర్ల మార్పు సమస్య, పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ మాఫీ, సొంత ఇంటి కల సాకారం, సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా ప్రకటించడం, అధికారులకు సంబంధించిన పీఆర్పీ సమస్య, అలాగే సింగరేణి యాజమాన్యంతో ఐఆర్ సమావేశం ఏర్పాటు వంటి అంశాలను డిప్యూటీ సీఎంకు వివరించారు. అదేవిధంగా కార్మికులకు ఇచ్చిన హామీలను కాలపరిమితిలోగా అమలు చేయడంతో పాటు, సింగరేణి సంస్థలో కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఐఎన్టెయుసి నాయకులు కోరారు. ఆ బృందం ప్రతినిధి ప్రస్తావించిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వీలైనంత త్వరగా ఐఎన్టెయుసి యూనియన్ ప్రతినిధులు, సింగరేణి యాజమాన్యం మరియు సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ఒక్కొక్క సమస్యను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం మరియు వారి పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టెయుసి నిరంతరం ప్రభుత్వంతో చర్చిస్తూ, కార్మికులకు న్యాయం జరిగే వరకు కృషి చేస్తుందని బృందం సెక్రటరీ జనరల్ డా. బి.జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, కాంపెల్లి సమ్మయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ వద్దేపల్లి దాస్ పాల్గొన్నారు.

# ముదిగుంటకు రాష్ట్రస్థాయి గుర్తింపు



■'మన్ కీ బాత్'లో ప్రస్తావనకు ఎంపికైన గ్రామం
■సర్పంచ్ ఆకుల రవికుమార్‌కు ఘన సన్మానం

**జనం పవర్ జర్నలిస్ట్, జైపూర్, చెన్నూర్ ఆర్సి, రేగుంట వెంకటేష్ ఆగస్టు 18**

జైపూర్ మండలం ముదిగుంట గ్రామాభివృద్ధిలో వినూత్న కార్యక్రమాలను చేపట్టి ముదిగుంట గ్రామపంచాయతీకి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన సర్పంచ్ ఆకుల రవికుమార్కు జైపూర్ మండల సర్పంచులు ఘనంగా సన్మానం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ముదిగుంట గ్రామపంచాయతీలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణాన్ని సమర్థవంతంగా అమలు చేసిన కార్యక్రమం గుర్తింపు పొందింది. గ్రామంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో ముదిగుంట గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో సర్పంచ్ ఆకుల రవికుమార్‌కు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విందుకు ఆహ్వానం అందడం పట్ల జైపూర్ మండల సర్పంచులు హర్షం వ్యక్తం చేశారు.మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్, ఇందారం గ్రామ సర్పంచ్ రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, ఇందారం గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ ఆధ్వర్యంలో మండల సర్పంచులు ముదిగుంట సర్పంచ్ ఆకుల రవికుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థుల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసి ముదిగుంట గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి గ్రామం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ముదిగుంట గ్రామపంచాయతీకి లభించిన ఈ గుర్తింపు జైపూర్ మండలానికే గర్వకారణమని సర్పంచులు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ఆకుల రవికుమార్ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జైపూర్ మండలానికి చెందిన పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని సర్పంచ్ ఆకుల రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మిట్టపల్లి ఆడబిడ్డకు అండగా రామటెంకి మల్లేష్

**జనం పవర్ జర్నలిస్ట్, జైపూర్, చెన్నూర్ ఆర్సి, రేగుంట వెంకటేష్, ఆగస్టు :18**



జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామంలో మానవత్వాన్ని చాటుకున్న రామటెంకి మల్లేష్
మిట్టపల్లి గ్రామానికి చెందిన రావుల మౌనిక గారు రేపు వివాహం చేసుకోనున్న సందర్భంగా, గ్రామానికి చెందిన రామటెంకి మల్లేష్ తన సొంత ఖర్చులతో పెళ్లి పీటలు మరియు చీరను బహుమతిగా అందజేశారు.మిట్టపల్లి గ్రామ ఆడబిడ్డల వివాహాలకు తన వంతుగా సహాయం చేస్తూ, "మిట్టపల్లి గ్రామ ఆడబిడ్డలకు నేను ఉన్నాను" అనే భరోసాను కల్పిస్తూ రామటెంకి మల్లేష్ చేస్తున్న సేవలను గ్రామస్తులు అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులకు హృదయపూర్వక వివాహ శు భాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.మౌనిక కుటుంబ సభ్యులు రామటెంకి మల్లేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ఆడబిడ్డలకు అండగా నిలుస్తూ ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.



# నిరుపేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

## సి ఎం ఆర్ ఎఫ్ కింద 75,000/- ఎల్ ఓ సి అందజేత

**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు18,**

మంచిర్యాల జిల్లా, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అండగా నిలిచారు.మంచిర్యాల జిల్లాలోని, దండేపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన ఎ తిరుపతి అనారోగ్యం కారణంగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి సి ఎం ఆర్ ఎఫ్ క్రింద 75,000/- రూపాయల విలువగల ఎల్ ఓ సి ని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు మంగళవారం తిరుపతి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సురేఖా ప్రేమ సాగర్ రావు, తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# సొంత ఇంటి కల సాకారం దిశగా ఐ ఎన్ టి యు సి కృషి

■సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల సాకారం దిశగా ఐ ఎన్ టి యు సి కృషి
■డా. శ్రీ బి. జనక్ ప్రసాద్
■మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ
■ఐ ఎన్ టి యు సి ప్రతినిధి బృందంతో భేటీ



**మంచిర్యాల జిల్లా జనం పవర్ జర్నలిస్ట్ (కందునూరి ప్రభాకర్ మంచిర్యాల్ టౌన్ రిపోర్టర్), ఆగస్టు 18**

సింగరేణి కార్మికులు, ఉద్యోగుల చిరకాల వాంఛ అయిన సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఐ ఎన్ టి యు సి నిరంతరం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ డా. శ్రీ బి. జనక్ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి ప్రతినిధి బృందం మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని ఆయన నివాసంలో కలిసి సింగరేణి కార్మికుల సమస్యలను వివరించింది.ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై మంత్రితో సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంత ఇంటి పథకం అమలు, దాని ప్రాధాన్యతను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఐ ఎన్ టి యు సి నాయకులు కోరారు.ఐ ఎన్ టి యు సి ప్రతినిధి బృందం ప్రస్తావించిన సమస్యలపై మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు సానుకూలంగా స్పందించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ డా. శ్రీ బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల హక్కులు, సంక్షేమం మరియు పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఐ ఎన్ టి యు సి నిరంతరం ప్రభుత్వంతో చర్చలు జరుపుతుందని తెలిపారు. కార్మికులకు ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు, వారికి న్యాయం జరిగే వరకు ఐ ఎన్ టి యు సి నిరంతరం పోరాడుతుందని వైస్ ప్రెసిడెంట్ వద్దేపల్లి దాస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న పోరాట పటిమ స్ఫూర్తిదాయకం

## అదనపు కలెక్టర్ రాజేశ్వర్

**ఆదిలాబాద్, జనం పవర్ జర్నలిస్ట్(ఆగస్టు 18):**

బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక, మొఘల్ సామ్రాజ్య దౌర్జన్యాలపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ కొనియాడారు. మంగళవారం అదిలాబాద్ పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయన 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషతో కలిసి సర్దార్ పాపన్న విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సామాన్య గీత కార్మిక కుటుంబంలో జన్మించిన సర్వాయి పాపన్న, పాలకుల అణచివేతకు వ్యతిరేకంగా గెరిల్లా సైన్యాన్ని నిర్మించి సుమారు 21 కోటలను స్వాధీనం చేసుకోవడం సాహసానికి నిదర్శనమని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి స్వాతంత్ర్య సమరయోధులకు, బ్రిటిష్ పాలకులపై పోరాడేందుకు పాపన్న చరిత్ర గొప్ప స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాదు మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఇంచార్జి బీసీ సంక్షేమ శాఖ అధికారి సునీత కుమారి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్, చరణ్ గౌడ్, బిసి, గౌడ సంఘం నాయకులు దత్తు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# భరోసా కేంద్రాన్ని సందర్శించిన డీసీపీ ఎ. భాస్కర్

**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నాగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి ఆగస్టు 18,**






మంచిర్యాల జోన్ డీసీపీ ఎ.భాస్కర్ మంగళవారం సీసీసీ నస్పూర్‌లోని భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రంలో బాధితులకు అందుతున్న సేవలను పరిశీలించి, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.భరోసా కేంద్రం పరిసరాలను పరిశీలించిన డీసీపీ, కేంద్రాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. బాధితులకు అందిస్తున్న కౌన్సెలింగ్,న్యాయ సహాయం,వైద్య సేవలు,మానసిక పరామర్శ, పునరావాసం తదితర సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి బాధితుడిని సానుభూతితో, గౌరవంగా స్వాగతించి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకోవాలని డీసీపీ సూచించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..మహిళలు, చిన్నారులు,ఇతర బాధితులకు అవసరమైన సేవలను సకాలంలో అందేలా చూడాలని,ప్రతి కేసును వేగంగా, నాణ్యతతో పరిష్కరించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాధితుల గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,వారికి అవసరమైన సహాయ సహకారాలను అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్,షీ టీమ్ ఎస్ఐ హైమా, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

- పార్టీ ముసుగులో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు
- పార్టీ పేరుతో ప్రజలను మోసం చేస్తే సహించేది లేదు
- కోవర్టులు, మోసగాళ్లపై నిఘా.. త్వరలో పేర్లు బహిర్గతం చేస్తాం
- ఖానాపూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భుక్యా జాన్సన్ నాయక్ తీవ్ర హెచ్చరిక



**ఖానాపూర్ జనం పవర్ జర్నలిస్ట్ ఆగస్టు 18:**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ పేరును అడ్డం పెట్టుకుని అమాయక ప్రజలను మోసం చేయడం, అక్రమ వసూళ్లకు పాల్పడటం, పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం ఎంతటి వారైనా సహించేది లేదని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ భుక్యా జాన్సన్ నాయక్ తీవ్రంగా హెచ్చరించారు. పార్టీకి సంబంధం లేని వ్యక్తులు సైతం తమను తాము మండల, నియోజకవర్గ స్థాయి నాయకులుగా పరిచయం చేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు తమ దృష్టికి వస్తోందన్నారు.పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న కొందరు వ్యక్తుల వ్యవహారశైలిపై నిరంతరం సమాచారం సేకరిస్తున్నామని జాన్సన్ నాయక్ తెలిపారు. పార్టీ పేరుతో ఎవరైనా వ్యక్తిగత ప్రయోజనాలు పొందేందుకు ప్రయత్నించినా, ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసినా, ప్రభుత్వ పనులు లేదా పార్టీ పదవుల పేరుతో మోసాలకు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**కోవర్టులు, మోసగాళ్లపై నిఘా:**
పార్టీలో కొనసాగుతూనే అంతర్గతంగా పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్న వారి కదలికలపై నిఘా ఉందని ఆయన అన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ కార్యకర్తలను, ప్రజలను అయోమయానికి గురిచేస్తున్న వారి వివరాలు తన వద్దకు వస్తున్నాయని, ఆధారాలను పరిశీలించిన అనంతరం అవసరమైతే వారి పేర్లను బహిరంగంగా వెల్లడిస్తామని పేర్కొన్నారు.

**నకిలీ నాయకత్వానికి చెక్:**
బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి అధికారిక సంబంధం లేకపోయినా పార్టీ పేరు, నాయకుల పేర్లు ఉపయోగించుకుని ప్రజలను మభ్యపెట్టే వారితో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని జాన్సన్ నాయక్ తేల్చిచెప్పారు. పార్టీ పదవులు, నాయకత్వం పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, అక్రమంగా వసూళ్లు చేసినా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**చట్టపరమైన చర్యలు తప్పవు:**
పార్టీ ముసుగులో అక్రమాలకు పాల్పడే వారిపై ఇకపై కేవలం పార్టీ పరంగా కాకుండా పోలీసులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలను మోసం చేసే చర్యలకు పాల్పడినట్లు ఆధారాలు లభిస్తే ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**నిజమైన కార్యకర్తలకే ప్రాధాన్యం:**
బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టకాలంలోనూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నిజమైన కార్యకర్తలు, నాయకులే పార్టీకి బలం అని జాన్సన్ నాయక్ అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్యలకు పాల్పడేవారిని మాత్రం ఉపేక్షించేది లేదని మరోసారి స్పష్టం చేశారు.

## మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి మధ్య
# తీవ్ర వాగ్వాదం



కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఓ ప్రభుత్వ కార్యక్రమంలో చోటుచేసుకున్న ఈ ఘటన, ఇరు పార్టీల మధ్య నెలకొన్న రాజకీయ వేడికి అద్దం పట్టింది.ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కింద కుట్టు మిషన్ల పంపిణీతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ, నియోజకవర్గంలో రూ. 2.50 కోట్లతో సమేల రోడ్డు, రూ. 1.50 కోట్లతో పాతగూడ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ, పనులు ఎందుకు ప్రారంభం కాలేదని మంత్రిని ప్రశ్నించారు. స్వయంగా మంత్రి ప్రారంభించిన పనులకే ఈ పరిస్థితి ఎదురైతే అభివృద్ధి ఎలా సాధ్యమని ఆమె నిలదీశారు.దీనిపై మంత్రి జూపల్లి స్పందిస్తూ, 2018 నుంచి 2023 మధ్య కాలంలో ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు నిర్మించారో చెప్పాలని ఎమ్మెల్యేను ఎదురు ప్రశ్నించారు. దీంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం ముదిరింది. గత ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి, రైతుబంధు వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేశామని, మంత్రి వ్యాఖ్యలు సరికాదని కోవ లక్ష్మి కౌంటర్ ఇచ్చారు.అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ, గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ. 8.25 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. రాష్ట్ర ఖజానా నుంచి ప్రతి నెలా రూ. 6,000 కోట్లు కేవలం వడ్డీల చెల్లింపులకే ఖర్చవుతున్నాయని, ఈ కారణంగానే అభివృద్ధి పనుల్లో కొంత జాప్యం జరుగుతోందని వివరించారు. అయినప్పటికీ, పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## మిమ్స్ కళాశాల యాజమాన్యం యొక్క
# మొండి వైఖరిని ఖండించిన ప్రజా సంఘాలు

**మంచిర్యాల జనం పవర్ జర్నలిస్టు, స్టాఫ్ రిపోర్టర్ గుడి కందుల రాంబాబు, ఆగస్టు 18:**
మంచిర్యాల జిల్లా ప్రజలారా ప్రజాస్వామికవాదుల్లారా విద్యార్థులారా, ఈ జిల్లాలో నిమ్స్ కళాశాల యాజమాన్యం యొక్క మొండి వైఖరి ఖండించండి ఈరోజు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మిమ్స్ కాలేజ్ యాజమాన్యంతో చర్చించిన అనంతరం, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ శ్రీనివాసరాజు అనే మిమ్స్ కాలేజ్ కరస్పాండెంట్ యొక్క చర్యల వల్ల పూర్తిగా విద్యాలయం వ్యాపారంగా మార్చి విద్యార్థుల భవిష్యత్తును డబ్బులతో ముడిపెడుతూ పెను ప్రమాదంగా మారిండు. మొదటి సంవత్సరం తర్వాత సెకండ్ ఇయర్ కోసం ఇతర కాలేజీ కి వెళ్లే క్రమంలో ప్రిన్సిపల్కు చెప్పి నాక టి సి కావాలని పలుమార్లు తల్లి తండ్రి విద్యార్థి వెళ్లి కలిస్తే మూడు నెలలుగా కాలయాపన చేస్తూ చివరికి రెండవ సంవత్సరం ఫీజు కడితేనే ఇస్తానని చెప్పాడు తర్వాత రెండవ సంవత్సరం ఫీజు చదవకుండా ఎలా కడతారు అని అడిగితే మళ్లీ మాట మార్చి మొదటి సంవత్సరం మాట్లాడుకున్న ఫిష్ కన్నా ఎక్కువ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడు. విద్యార్థి రెండు రోజుల క్రితం డి ఐ వ ఓ ని కలిస్తే డిఐ ఈ ఓ గారు డైరెక్ట్ గా ఫోన్ ద్వారా సాయంత్రం సర్టిఫికెట్ ఇవ్వండి అని గట్టిగా చెప్పాడు తిరిగి అక్కడికి వెళితే మా శ్రీనివాసరాజు చెప్పితేనే మేమ్ఎ ఇస్తాం మేము డిఐఓ గారు చెప్పిన కూడా కలెక్టర్ గారు చెప్పిన కూడా మేము ఇవ్వము అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. సదరు చైర్మన్ కలవడానికి ఎన్నిసార్లు ఫోన్లో సంప్రదించిన అతను ఫోను లేపడు చివరికి అతి కష్టం మీద కలిస్తే నన్ను ఎవరు ఏం చేయగలరని అహంకారంతో మాట్లాడుతున్నాడు. మర్నాడు కలెక్టర్ గారిని కలవగా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు డిఐ ఈ ఓ గారు కాలేజీ ప్రిన్సిపాల్ తో మాట్లాడి ఇటు పేరెంట్స్ తో అటు ప్రజాసంఘాల ముందే స్టూడెంట్ టి సి ఆపే హక్కు ఎవరికీ లేదు ఫీజు గురించి తల్లిదండ్రులతో మాట్లాడుకోవాలి అంతేగాని.జ ఇచ్చేయండి లేకపోతే చట్ట ప్రకారం నేరం చేసిన వాళ్ళు అవుతారు అని చెప్తూ ఇంటర్మీడియట్ బోర్డు నుంచి వచ్చిన లేఖను వారికి చదివి వినిపించి అట్టి ఆదేశాలు పాటించకపోతే చట్టరీత్యా నేరం అని చెప్పారు. జవాబుగా ప్రిన్సిపల్ శైలజ మా కాలేజీలో ప్రాణం పోతేనే మాకు ఏమి కాలేదు అని గర్వంగా డిఐ ఈ ఓ ముందే మాట్లాడడం జరిగింది. ఒక విద్యార్థి ప్రాణం పోతేనే మేం భయపడలేదు ఇది అంతకన్నా పెద్ద విషయం కాదు కదా అన్నది. అంటే ఎంత బరితెగించిన యజమాన్యం ఒకసారి ఆలోచించండి. . ప్రజలారా వీ రు ఎవ్వరి అండ చూసుకొని ఎంత విర్రవీగుతున్నారో చూడండి ప్రజా ప్రతినిధులు చెప్పిన ప్రభుత్వ యంత్రాంగం చెప్పిన నిర్లక్ష్య పూరిత సమాధానానికి ఎవరు జవాబు చెప్పాలి.ు .జ తీసుకోవడం విద్యార్థి హక్కు అట్లాగా ప్రభుత్వం కూడా ఎట్టి పరిస్థితులు తీసి ఇవ్వకుండా ఉండే అధికారం ఎవరికి లేదు అని చెప్పుతుంది. అట్లాగే కోర్టులు కూడా పిల్లల యొక్క సర్టిఫికెట్ను డబ్బులు ఇవ్వలేదని ఆపే అధికారం ఎవరికి లేదని చెతుంది.. కావున ప్రజాప్రతినిధులు అన్ని సంఘాల విద్యార్థి నాయకులు ఈ అన్యాయాన్ని తీవ్రంగా ఖండించాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.మిమ్స్ యజమాని శ్రీనివాస్ రాజు పై చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థి టీసీ మరియు తన సర్టిఫికెట్లు ఇప్పించి అతని భవిష్యత్తుకు బాట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగాన్ని దే అనీ ప్రజాసంఘాలుగా మేము డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థి పేరు శ్రీపతి పవన్ చంద్ర ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాసంఘాలుపిఓడబ్ల్యూ స్త్రీ విముక్తి స్టేట్ కో కన్వీనర్ లావణ్య, .పౌర హక్కుల సంఘం, పూర్వ నాయకులు శ్రీపతి రాజగోపాల్,aiftu రాష్ట్ర కార్యదర్శి పోషమల్లలు.,తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవి సత్యం,సమ్మ రాజన్న తెలంగాణ ఉద్యోగుల సంఘం.రాష్ట్ర కార్యదర్శి.గుంపుల సారయ్య ఎస్ఆర్పి కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు












# ఆరోగ్యం,క్రమశిక్షణ, అప్రమత్తతే విఐపీ భద్రతకు బలం..

## పిఎస్ఓలకు విఐపీ భద్రతపై సంక్షిప్త శిక్షణ

### అప్రమత్తత, సమన్వయంతో విధులు నిర్వహించాలి: సీపీ అంబర్ కిషోర్ ఝా

**జనం పవర్ జర్నలిస్టు వేల్పుల నగేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆగస్టు18,**
రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో విఐపీ భద్రతా విధుల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, సమాచార మార్పిడి, సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో స్పందన తదితర అంశాలపై పిఎస్ఓలకు సంక్షిప్త శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పిఎస్ఓలకు ఆరోగ్యం, శారీరక దారుఢ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు.ఎంత బిజీగా ఉన్నప్పటికీ ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.మంచి అలవాట్లు,క్రమశిక్షణ, నిజాయితీ, విశ్వసనీయతతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ప్రజలతో నేరుగా సంబంధం కలిగిన పిఎస్ఓలు ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతి,అక్రమ ప్రయోజనాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం డబ్బులు తీసుకోవడం పూర్తిగా తప్పని తెలిపారు. ప్రజలు,అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టిలో పోలీసులపై నమ్మకం పెరిగేలా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు.విఐపీ భద్రతలో అనూహ్య పరిస్థితులు ఎప్పుడు ఎదురవుతాయో ముందుగా చెప్పలేమని, అందువల్ల పిఎస్ఓలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా,సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరిసరాలను నిశితంగా పరిశీలించడం, పరిస్థితిని అంచనా వేయడం,తక్షణ నిర్ణయం తీసుకోవడం వంటి సామర్థ్యాలు పిఎస్ఓలకు అత్యంత ముఖ్యమన్నారు.పోలీస్ శాఖలో పొందిన శిక్షణ, అనుభవం పిఎస్ఓలకు ప్రత్యేక బలమని తెలిపారు. కవాతు సాధన, కృత్రిమ విన్యాసాలు, నిరంతర శిక్షణ ద్వారా తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు.విధి నిర్వహణ సమయంలో పరిసరాలను నిరంతరం గమనిస్తూ, అనుమానాస్పద కదలికలు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.విఐపీ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, సామాజిక మాధ్యమాల్లో అనధికారికంగా పంచుకోరాదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో శాఖా నియమావళికి అనుగుణంగా ప్రశాంతంగా,వేగంగా స్పందించాలని తెలిపారు.“విఐపీ భద్రతలో ప్రతి క్షణం అప్రమత్తత, ప్రతి చర్యలో క్రమశిక్షణ,ప్రతి నిర్ణయంలో బాధ్యత ఉండాలి” అని సీపీ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు.ఈ సంక్షిప్త శిక్షణలో భద్రతా విధులు, శారీరక దారుఢ్యం, అప్రమత్తత, సమాచార మార్పిడి, సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో స్పందన, సమాచార గోప్యత, వృత్తి నైపుణ్యం తదితర అంశాలపై పిఎస్ఓలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ ఏసీపీలు ప్రతాప్, రమేష్, ఆర్ఐలు శేఖర్, దామోదర్,రమేష్, మల్లేశం,సీసీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

- బాబు జగ్జీవన్‌రామ్ భవన స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి
- తహసీల్దార్‌కు ఎమ్మార్పీఎస్ జైపూర్ మండల నాయకుల వినతి

**జనం పవర్ జర్నలిస్ట్, జైపూర్, చెన్నూరు ఆర్సి, రేగుంట వెంకటేష్, ఆగస్టు: 18**
జైపూర్ మండల కేంద్రంలోని పెగడపల్లి శివారులో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవనం నిర్మాణం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ జైపూర్ మండల నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా నాయకులు సుందిల్ల మల్లేష్ మాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జి జలంపల్లి శ్రీనివాస్ మాదిగ, మండల ఇన్‌చార్జి ఇరిగిరాల మల్లేష్ మాదిగ మాట్లాడుతూ.. సుమారు 20 ఏళ్ల క్రితం మాదిగల అభ్యున్నతితో పాటు దళితుల సంక్షేమం కోసం డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవనం నిర్మించేందుకు అప్పటి జిల్లా కలెక్టర్, తహసీల్దార్‌ల ఆధ్వర్యంలో జైపూర్ మండలం పెగడపల్లి శివారులోని సర్వే నంబర్ 152లో కొంత ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు తెలిపారు.అప్పటి నుంచి ఆ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఎమ్మార్పీఎస్ జెండా గద్దెను నిర్మించుకుని సుమారు 20 ఏళ్లుగా స్థలాన్ని పరిరక్షిస్తున్నామని పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవనం నిర్మాణం కోసం అనేక సందర్భాల్లో ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.అయితే తాజాగా జైపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడి ప్రోద్బలంతో ఆయన అనుచరుడు ఈ స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం ముగ్గు పోశారని ఆరోపించారు. ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దళితుల సంక్షేమంపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే తమ సొంత భూమిని అందించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అందుకు తాము స్వాగతిస్తామని నాయకులు అన్నారు. కానీ మాదిగల కోసం కేటాయించిన స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నాలను మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించి, ప్రభుత్వ భూమిని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెగడపల్లి సర్పంచ్ రామగిరి రాము, జైపూర్ మండల ఉపసర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్, మష్టి సంఘం జిల్లా నాయకులు బోద్దుల శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వేల్పుల సతీష్, గాలిపెల్లి సత్యనారాయణ మాదిగ, నిట్టూరి జనార్ధన్ మాదిగ, తోకల మహేష్ మాదిగ, చిప్పకుర్తి శంకర్ మాదిగ, గణేష్ మాదిగ, మంతెన గణేష్ మాదిగ, నక్క సాగర్ మాదిగ, మంతెన దుర్గయ్య, మంతెన జక్కయ్య, తోకల గణేష్, నక్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED BY TUMU MOHAN RAO, ON BEHALF OF PRASHANTHI MEDIA PRIVATE LIMITED, PRINTED AT M/S. SREE SESHASAI ENTERPRISES, PLOT NO 96/1, CO-OPERATIVE INDUSTRIAL ESTATE, PHASE-II, GANDHI NAGAR, MEDCHAL-MALKAJGIRI DIST, TELANGANA-500037 AND PUBLISHED AT PRASHANTHI MEDIA PRIVATE LIMITED, H.NO. 6-3-571/1&7, FLAT NO. 101, 102, 103, 108 & 110, 1ST FLOOR, DAIMOND BLOCK, LUMBINI ROCKDALE, SOMAJIGUDA, HYDERABAD - 500082, TELANGANA STATE.